పట్టణంలో రోడ్డు మధ్యలో నాటిన హానికరమైన " ఏడాకుల చెట్ల" ను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ చిరంజీవికి 35 వ వార్డు కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ వినతి..

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22(వుదయం): జగిత్యాల పట్టణంలో హరిత హరం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ గత పది సంవత్సరాల క్రితం " ఏడాకుల చెట్లను " వందల సంఖ్యలో నాటడం జరిగింది. ఈ చెట్టునీ "దయ్యం చెట్టుగా" పిలుస్తారు. ఏడాకుల చెట్లు, పూతకు వచ్చి ప్రజలు ఆ వాసన వల్ల అనారోగ్యాలు ఎదుర్కొంటున్నారు. ఈ చెట్టు మరియు పూవు పుప్పొడి వాసన వల్ల శ్వాసకోస వ్యాదులు, అస్తమా రోగులకు చాలా డేంజర్ అని గతంలోనే ప్రభుత్వాలు ప్రకటించడం జరిగింది కొన్ని రాష్ట్రాలలో అన్ని చెట్లను తొలగించడం ద్వారా శాశ్వత పరిష్కారం చేసారు. కాని, మన తెలంగాణ ప్రభుత్వం వారు తొలగించక పోవడం వల్ల జగిత్యాల పట్టణ ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు. దీని వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయని శాస్త్రీయంగా నిరూపించబడింది. ఈ రోజు జగిత్యాల పట్టణ ప్రజలు వాకింగ్ కొరకు దరూర్ క్యాంప్,బైపాస్ రోడ్డు, కృష్ణ నగర్ మరియు ధర్మపురి రోడ్డు లలో ఈ ఏడు ఆకుల చెట్లు విపరీతంగా పెరిగి పూతకు వచ్చి ఓక రకమైన వాసన రావడం అక్కడ నడవలేని పరిస్థితులు ఉన్నాయి. కావున వెంటనే యుద్ధ ప్రాతిపదికగా తీసుకోని జగిత్యాల పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క ఏడాకుల చెట్టును తొలగించి ప్రజల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చేయాలని 35 వ వార్డు కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ జగిత్యాల పట్టణ ప్రజలందరి పక్షాన వినతి పత్రాన్ని అందజేశారు.

ఈనెల 24 న గజ్వేల్ లో జరుగు టీజియూ ఈఈయూ డివిజన్ మహాసభను జయప్రదం చేయండి

కొండపాక ,నవంబర్22(వుదయం ప్రతినిధి): శుక్రవారం రోజు తిమ్మారెడ్డి పల్లి సబ్ స్టేషన్ లో కొండపాక సెక్షన్, కుకునూర్ పల్లి సెక్షన్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం జిల్లా నాయకులు గాజులపాటి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, టీజీఎస్పీడిసిఎల్ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్ర రెడ్డి హాజరై మాట్లాడుతు, ఈ నెల 24 న డివిజన్ స్థాయి ఎంప్లాయిస్ మహాసభ గజ్వేల్ లో నిర్వహించబోతున్నామని, ఈ సభకు కార్మికులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారాలకై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు ప్రతి కార్మికుడు ఈ సభలో పాల్గొని ఐక్యతను చాటి ఎందుకు కృషి చేయాలని కోరాడు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుంటిపల్లి సధాకర్ , డివిజన్ నాయకులు రాజేందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట నవంబర్ 22:(వుదయం ప్రతినిధి):- ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని, సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. వరి పంట పూర్తి కోత దశకు వచ్చిన తరువాత హార్వెస్టర్ యంత్రంలో నిర్దిష్ట ఫ్యాన్ వేగంతో పంట కోయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని,

కొనుగోలు సమయంలో సంబంధిత రైతులకు రశీదు జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నిజాంసాగర్, నవంబర్ 22(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలు సతీమణి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. అదే గ్రామానికి చెందిన విఠల్ అనే యువకుడు ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుక్రవారం వారి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడమే కాకుండా తాను ఉన్నానని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనతో విన్నవిస్తే తాను సహాయం చేస్తానని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పిట్లం ఏఎంసీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏలె మల్లికార్జున్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు

కామారెడ్డి,,నవంబర్22(వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని భవిత సెంటర్లో శుక్రవారం విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించినట్లు డాక్టర్ సారిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు వ్యాయామం చేయించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సూచించారు. 8 మంది విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు.

అంతర్ రాష్ట్ర సంఘ విద్రోహ శక్తుల కుట్ర భగ్నం

కేసు వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

ఆదిలాబాద్, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) : అంతరాష్ట్ర సంఘ విద్రోహ శక్తులు ప్రతీకార హత్యకు పన్నిన కుట్రను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు భగ్నం చేశారు. ముందస్తు సమాచారంతో ఆదిలాబాద్ జిల్లా చాందా - టి బైపాస్ రోడ్డుపై వాహనాల తనిఖీ చేపట్టగా అనుమానిత కారును ఆపి తనిఖీ చేశారు. కారులో ప్రయాణిస్తున్న నిందితుల వద్ద నిషేధిత మారణాయుధాలు కనిపించడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి కర్నూలు జిల్లా నందు ప్రభుత్వ నిషేధిత జనశక్తి దళ ఏర్పాటుకై నిందితులు ఆర్థికంగా మరియు ఆయుధపరంగా దళం పునర్నిర్మాణం చేస్తుండగా ఆదిలాబాద్ జిల్లా పోలీసులు పక్క సమాచారంతో వారిని పట్టుకుని వారి ఆలోచనల ఏర్పాటను విచ్ఛిన్నం చేయడం జరిగిందన్నారు. అరెస్ట్ అయిన నిందితులు ఏ 1 పోట్టి వెంకటరెడ్డి %o/శీ% శశి రెడ్డి, సున్నిపెంట గ్రామం, నంద్యాల జిల్లా, ఏ2 మైల దిలీప్ %o/శీ% తులసిరం, గ్రామం సున్నిపెంట, జిల్లా నంద్యాల, ఏ3 అవులపాటి హిమ కాంత్ రెడ్డి %o/శీ% బుసిరెడ్డి, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా ఏ4 నల్లగంటి ప్రసన్నరాజు %o/శీ% నల్ల గంటి బిక్షం, నకిరేకల్, నల్గొండ జిల్లాకు చెందిన వాడని తెలిపారు. వీరి వద్ద నుండి పిస్టల్స్ - 4, మ్యాగ్జిన్స్ - 8, లైవ్ రౌండ్స్ - 18, సెల్ ఫోన్స్ - 6, కారును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. %ూ%1 వెంకటరెడ్డి ముఖ్యంగా గతంలో జనశక్తి పార్టీలో పనిచేసి అరెస్టు కావడం జరిగిందని. సూర్యాపేట జిల్లా తన మిత్రుడి హత్య కేసుకు ప్రతీకార చర్యగా, అదేవిధంగా జనశక్తి పార్టీని తిరిగి ఉమ్మడి కర్నూలు జిల్లా నందు స్థాపితం చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిసిందన్నారు. ఈయనకు నల్లగంటి ప్రసన్నరాజు ఆర్థిక సహాయం చేయగా %ూ%1 వెంకటరెడ్డి మరియు తన అనుచరుడు %ూ%3 హేమ కాంత్ రెడ్డి కలిసి %ూ%2 దిలీప్ మరియు అతని రెస్టారెంట్ లో పనిచేసే భైరవ్ చెప్పిన వ్యక్తితో కలిసి కాశీకి వెళ్లి ఉండగా, వారితో వచ్చిన వ్యక్తి బీహార్ రాష్ట్రం మృంగార్ రైల్వే స్టేషన్ కు వెళ్లి పిస్టల్స్ మరియు బుల్లెట్లను సేకరించినట్లు విచారణలో తేలిందన్నారు. నంద్యాలకు తిరిగి వెళ్లే క్రమంలో ఆదిలాబాద్ జిల్లా చాంద %ు% బైపాస్ రోడ్డు వద్ద పక్కా సమాచారంతో ఆదిలాబాద్ రూరల్ ఎస్సై ముజాహిద్ మరియు సిబ్బంది కలిసి తనిఖీ చేయగా %ూ% 2 దిలీప్ మరియు %ూ%3 హిమ కాంత్ రెడ్డి లు నాలుగు 7.65 %ఎఎ% పిస్టల్స్, 8 మ్యాగజైన్లు, 18 లైవ్ రౌండ్ లను, మరియు వారు ప్రయాణించిన కారును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరందరిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేయడం జరిగిందని, క్రైమ్ నెంబర్ 231/2024 తో %వషె 61(2)(ఖ), 109 (1) =/ఔ 3(5) దీచీూ, ంవషె 25(1ూా) ఖతీఎం ఖష్%, 1959. ప్రకారం కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు. దర్యాప్తులో భాగంగా గురువారం రాత్రి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న సూత్రధారి %ూ%1 వెంకట్ రెడ్డి మరియు మరియు పిస్టల్స్ కొనుగోలుకు ఆర్థిక సహాయం చేసిన %ూ%4 ప్రసన్న రాజులను గత రాత్రి అరెస్టు చేసి శుక్రవారం ఉదయం రూరల్ పోలీస్ స్ స్టేషన్ కు తీసుకురావడం జరిగిందని, %ూ%1 వెంకట్ రెడ్డి పై ఇదివరకే టాడా కేసు, వివిధ సంఘవిద్రోవశక్తుల కేసులలో, హత్య కేసులలో కీలక పాత్రగా వ్యవహరిస్తున్నట్లు తేలిందని, ఇతనిపై మూడు హత్య కేసులు, ఒక హత్య ప్రయత్నం కేసు, నాలుగు జనశక్తి కి సంబంధించిన కేసులు,రెండు టాడా కేసులు మొత్తం 10 కేసులలో పాత్ర ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అదేవిధంగా మిగిలిన నిందితులను అరెస్టు చేయడానికి ఆంధ్రప్రదేశ్, బీహార్, తెలంగాణ రాష్ట్రాలకు పంపడానికి ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఆదిలాబాద్ జిల్లా పోలీసు అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కే ఫణిదర్, కరుణాకర్, డి సాయినాథ్, ఎస్సైలు ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ / (వుదయం ప్రతినిధి)పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని కాంగ్రెస్ మండల నాయకులు తాళ్లూరి హనుమ మాజీ సర్పంచ్ తాళ్లూరి రామయ్య, అన్నారు. శుక్రవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆదేశాల మేరకుఉయ్యాలవాడ గ్రామంలో చెక్కుల పంపిణీ జరిపారు.

ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆసుపత్రిలో చేరిన వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో.. సైదులు, రాజశేఖర్ ,బిక్షం ,యాదగిరి ,వెంకటేశ్వర్లు ,వీరభద్రం, చిరంజీవి, గూగులోత్ కాలియా ,తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలవకుండా చూడాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

నల్లగొండ నవంబర్ 22(వుదయం ప్రతినిధి): సరైన శాతం, నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు కేంద్రానికి దాన్యం వచ్చిన రోజే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం ఆయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అంతేకాక కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యం తేమ శాత్యాన్ని తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించారు. అనంతరం కేంద్రం నిర్వాహకురాలితో మంత్రి మాట్లాడుతూ తేమ సరిగా వస్తున్నదా.....? తూకం సరిగా చేస్తున్నాదా.....? అని అడిగారు. అంతేగాక సరైన తేమ,నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి అదే రోజే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు .దాన్యం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు ధాన్యాన్ని ఎప్పటికప్పుడే కొనుగోలు చేయడం, ధాన్యం అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేస్తుండడం పట్ల మంత్రులు అభినందించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రుల వెంట ఉన్నారు.

పీసీసీ అధ్యక్షుని కలిసిన కాంగ్రెస్ నాయకులు శంకర్ గౌడ్

బెల్లంపల్లి, నవంబరు22 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్, గౌడ సంఘం మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్ గురువారం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.

జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య రాజకీయ, కుల సర్వే 91.31 శాతం పూర్తి

మెదక్, (2024 నవంబర్ 22 వుదయం ప్రతినిధి : శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ నిర్వహణపై సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్స్, మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్య కుటుంబ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, తుది దశకు చేరుకుందని డేటా ఎంట్రీ నిర్వహణలో సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించడం జరిగిందని, చెప్పారు. డేటా ఎంట్రీ నిర్వహించేటప్పుడు కోడింగ్ విధానం పరిశీలించుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు 91.31 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీ ఓస్ పటిష్ట ప్రణాళికల ద్వారా డేటా ఎంట్రీ నిర్వహణకు సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ డేటా ఎంట్రీ నిర్వహణకు గాను 369 కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకొని త్వరితగతిన నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయంతో రైతుల ఆదాయం పెంపు

మెదక్, (2024 నవంబర్ 22 వుదయం ప్రతినిధి : శంకరంపేట ఆర్ రైతు వేదిక నందు నిర్వహించిన సేహగల్ ఫౌండేషన్, హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ అధికారులు రాజనారాయణ, లక్ష్మీ ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ నారాయణ మాట్లాడుతూ... రైతులు తమ పంట పెట్టుబడి ఖర్చు వివరాలను నమోదు చేసుకొని అదనపు ఖర్చులను బెరీజు వేసుకోవాలని రైతులు ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకున్నప్పుడే రైతుల యొక్క పెట్టుబడి ఖర్చులను తగ్గించుకొని పంట దిగుబడును పెంచుకొని అధిక ఆదాయం పొందవచ్చని వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతుల యొక్క శ్రమ సమయం ఖర్చులు తగ్గించుకొని పంటలు దిగుబడిని పెంచుకొని ఆదాయం పెంచుకోవాలని, రైతులు కలుపు మరియు పంటలలో సోకేటువంటి చీడపీడల నివారణ కోసం కేవలం రసాయనిక పద్ధతులను పాటించడం ద్వారా నేల, నీటి వాయు కాలుష్యంతో పాటుగా మందులు పిచికారి చేసే రైతుల ఆరోగ్యం పై తీవ్ర దుష్ప్రభావంతో పాటుగా పురుగుమందుల పిచికారి వలన పంట ఉత్పత్తుల లో క్రిమిసంహారక అవశేషాలు ఉండడం ద్వారా వీటిని భుజించే సామాన్య ప్రజల ఆరోగ్యం పై తీవ్రమైన విష ప్రభావం వలన క్యాన్సర్ ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో రైతులు సేంద్రియ, భౌతిక వంటి పద్ధతులు పాటిస్తూ సమగ్ర వ్యవసాయ విధానాలను సమగ్ర పోషక యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ చర్యలు సమగ్ర కలుపు నివారణ చర్యలు పాటిస్తూ తక్కువ విష ప్రభావం కలిగినటువంటి ఆరోగ్యవంతమైనటువంటి ఆహార పదార్థాలను పండించి ఈ సేంద్రియ విధానం ద్వారా పండించిన పంటలకు మార్కెట్లో మంచి ధర ఉండడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. స్థానిక మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ మాట్లాడుతూ రైతులు కేవలం వరి, మొక్కజొన్న వంటి స్వల్పకాలిక పంటల కు ప్రత్యామ్నయంగా దీర్ఘకాలికంగా ఆదాయాన్నిచ్చేటువంటి ఉద్యానవన పంటలు అయినటువంటి కూరగాయలు పండ్ల తోటలు ఆయిల్ ఫామ్ వంటి పంటలు సాగు వల్ల రైతుల ఆదాయం పెంపొందించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గౌతమ్, శంకరంపేట మండల రైతులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత...

-ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం...

-సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి నవంబర్ 22 (వుదయం విలేఖరి) గురువారం రాత్రి రెండు గంటల సమయంలో మెట్పల్లి పోలీసులు రెవెన్యూ సిబ్బంది తో కలిసి బస్తిపోవద్దా వాహనాలు తనిఖీ చేస్తుండగా కోరుట్ల వైపు నుండి వస్తున్న ఓ లారీ బి ఎన్ టి ఎస్ 18 టి 8019 లో ఇసుకలోడుతో వస్తుండగా లారీ ను ఆపి డ్రైవర్ను అందులో ఏమి ఉందని ప్రశ్నించారు అందులో డ్రైవర్ ధారవేణి భూమయ్య ఇసుక ఉందని తెలిపారు గత కొంతకాలంగా లారీ ఓనర్ రజనీకాంత్ రెడ్డి ఆర్మూర్ కు చెందిన వ్యక్తి దగ్గర లారీ డ్రైవర్ గా పనిచేయుచున్నానని లారీ ఓన రజనీకాంత్ రెడ్డి తన లారీలో గత కొంత కాలం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా కథలాపూర్ శివారులో నుండి ఇసుకను లారీలో నింపుకొని నిజామాబాద్ పరిసర ప్రాంతాలలో ఎక్కువ ధరలకు అమ్ముతున్నాడని తెలిపారు అదే విధంగా నేడు కథలాపూర్ శివారులో ఇట్టి లారీలో ఇలాంటి అనుమతులు లేకుండా దొంగతనంగా ఇసుకను నింపుకొని వచ్చుచుండగా పోలీసులు ఆపి తనిఖీ చేశారని తెలుపుతూ పోలీస్ వారు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి అట్టి లారీ డ్రైవర్ పై ఓనర్ పై కేసు నమోదు చేసి దారిని పంచనామా చేసి కోర్టులో తదుపరి విచారణ నిమిత్తం హాజరు పరచబడినదని తెలియజేశారు అనుమతులు లేనందున దానిపై చర్యలు తీసుకొనుటకు కొరకు మైనింగ్ వారికి పంపించినట్లు తెలిపారు మెట్పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సత్తయ్య సిబ్బంది పాల్గొనట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు

వృధాగా పోతున్న మిషన్ భగీరథ వాటర్...

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ఎకిన్ పూర్ గ్రామాల మధ్యన మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ ద్వారా వాటర్ వృధాగా పోతుంది కథ కొద్ది రోజుల క్రితం మిషన్ భగీరథ మరమ్మత్తులు నిమిత్తం సుమారు వారం రోజులపాటు నీటి సరఫరా నిలిపివేశారు కానీ మరమ్మత్తులు పూర్తిస్థాయిలో చేయకపోవడం వల్ల మళ్లీ నేడు నీటి లీకేజీ ద్వారా మీరు వృధాగా పోతుంది కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి లీకేజీలు కాకుండా చూసి వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా రుద్ర శ్రీనివాస్ నియమకం

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రుద్ర శ్రీనివాస్ ను తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా నియమించి నందుకు టి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ కు అభినందలు తెలియజేస్తున్నానన్నారు జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం కూడా అభినందలు తెలియజేయుచున్నది

నెరవేరిన దశాబ్దాల కల...

-కలికోట సూరమ్మ చెరువు పనులకు అంకురార్పణ...

-ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం కలికోట సూరమ్మ చెరువు పనులకు శుక్రవారం అంకురార్పణ చేశారు నాడు ప్రతిపక్ష నాయకునిగా పోరాటం చేసిన ఆది శ్రీనివాస్ నేడు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులుగా పనులు ప్రారంభించారు కథలాపూర్ మేడిపల్లి భీమారం మండలాల ప్రజల చిరకాల కోరిక కలిగివుట సూరమ్మ చెరువు ప్రాజెక్టు నిర్మాణానికి శుక్రవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పూజా కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస తో పాటు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి కథలాపూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య కాంగ్రెస్ పార్టీ రుద్రంగి పట్టణ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి హరిప్రసాద్ గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ...

-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల తిర్మలపూరు ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామంలో ఫ్యాక్స్ ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందని ట్యాబ్ డేటా ఎప్పటికప్పుడు ఎంటర్ చేయాలని కొనుగోలు సెంటర్లలో ఎలక్ట్రిక్ వెయిట్ మిషన్ ఎలాగా పని చేస్తున్నాయని పరీక్షించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తేమ వచ్చిన సన్నం దొడ్డు రకం ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తోపాటు ఆర్డిఓ మధు సుధన్ డిఆర్డిఓ రఘువరన్ బిసి వెల్ఫేర్ సాయిబాబా ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ...

-మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల మండలం కల్లూరు లో గల కస్తూర్బా గాంధీ బాలిక జూనియర్ కళాశాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించిన మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

వృద్ధుల కేసుల్లో నోటీసులు...

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వేధింపులకు గురి చేస్తున్న కొడుకులు కోడళ్లకు మనుమలకు జగిత్యాల డివిజన్ ఆర్డీవో వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద నోటీసులు జారీ చేసినట్లు తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తెలిపారు మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన పంజాల దుంపేటి సారంగపూర్ మండలం సారంగపూర్ గ్రామానికి చెందిన ఆశిరెడ్డి సుగుణమ్మ జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన బోధనపు లక్ష్మీరాజం మల్యాల మండలం మల్యాల గ్రామానికి చెందిన అరికొప్పుల శంకరమ్మ జగిత్యాల పట్టణానికి చెందిన భూపతి గంగవ్వ ల కొడుకులను కోడళ్ళను నేడు అనగా 23 నవంబర్ శనివారం జగిత్యాల డివిజన్ ఆర్డీవో కార్యాలయంలోని ట్రిబ్యునల్ కోర్టులో హాజరు కావాలని ట్రిబ్యునల్ చైర్మన్ ఆ నోటీసులు జారీ చేసినట్లు హరి ఆశోక్ కుమార్ వృద్ధ తల్లిదండ్రుల సమాచారం కోసం తెలిపారు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి...

-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ ఎం.జె.శాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కాంపోనెంట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశించారు శుకవారం రోజున గొల్లపెల్లి మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతి బాపులే బిసి వెల్ఫేర్ అండ్ జూనియర్ (బాలికల) కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులను పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి భోజనం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు పాఠశాలలో అన్ని వసతులు సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని ప్రిన్సిపాల్ అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు అనంతరం కిచెన్ స్టోర్ రూమ్ వంట గదిని పరిశీలించారు నాణ్యమైన కూరగాయలు సరుకులు బియ్యాన్ని అందించాలని ఆదేశించారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్ బిసి వెల్ఫేర్ సాయి బాబా ఎమ్మార్వో వరందన్ ఎంపీడీవో మండల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

డీఎస్పీ రాములు సన్మానించిన కాంగ్రెస్ నేతలు...

మెట్ పల్లి నవంబర్ 22 (వుదయం విలేఖరి) మెట్పల్లి నూతన డీఎస్పీగా భాద్యతలు స్వీకరించిన అడ్లూరి రాముల ను మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించా

మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ...

-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) గొల్లపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మండల ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ చేస్తున్న ఆపరేటర్లను పరిశీలించారు అనంతరం డాటా ఎంట్రీ తప్పులు లేకుండా పగడ్బందీగా ఎంటర్ చేయాలని ఆపరేటర్లకు సూచించారు ఏమైనా సందేశాలు ఉంటే టెక్నికల్ టీం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల ఆర్డీవో మధుసుదన్ డిపిఓ రఘువరన్ ఎంపీడీవో మండల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో సన్మానం...

మెట్ పల్లి నవంబర్ 22 (వుదయం విలేఖరి) మెట్పల్లి జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఇటీవల రిటైర్ మెంట్ తీసుకున్న ఎస్సారెస్పీ క్యాంపు వెంకటేశ్వర్లు ను కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు అలాగే ఎస్సారెస్పీ క్యాంప్ ఇరిగేషన్ అధికారులు రాకేష్ తిరునగిరి శ్రీనివాస్ స్వామి పులి విష్ణు కిషోర్లను సన్మానించారు ఈ కార్యక్రమంలో జ్ఞానోదయ కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ సంతోష్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం పాల్గొన్నారు

కమ్యూటేషన్ ఆఫ్ పెన్షన్ రికవరీపై హైకోర్టు ఆదేశాలు...

-రికవరి 180 నెలల నుంచి 135 నెలలకు తగ్గింపు...

-రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ హరి ఆశోక్ కుమార్

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) పదవీ విరమణ చెందిన ప్రభుత్వ ఉద్యోగుల (పెన్షనర్లు) నుంచి ఇకమీదట 135 నెలలు మాత్రమే కమ్యూటేషన్ ఆఫ్ పెన్షన్ ను రికవరీ చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేసే సందర్భంలో తాము తీసుకోబోయే పెన్షన్ లో 40శాతం పెన్షన్ అడ్వాన్స్ డ్ పెన్షన్ కమ్యూటేషన్ పేరు మీద పొందుతారు అలా తీసుకున్న పెన్షన్ సొమ్మును వంద నెలల పాటు రాష్ట్ర ప్రభుత్వం రికవరీ చేస్తే సరిపోతుంది అయితే రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాల కాలానికి అంటే 180నెలలు ఈ పెన్షన్ సొమ్మును రికవరీ చేస్తుంది ఈ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ పెన్షనర్లు గత 10సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అనేక సార్లు విన్నవించి ధర్నాలు నిరసనలు చేసిప్పటికీ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా 180నెలల పాటు పెన్షన్ రికవరీ చేస్తున్నది దాంతో విసిగి వేసారిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు దాంతో ఈనెల 20న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు అనుకూలంగా హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది కోర్టు ఉత్తర్వుల మేరకు ఇక మీదట 135 నెలలు మాత్రమే కమ్యూటేషన్ ఆఫ్ పెన్షన్ ను విశ్రాంత ఉద్యోగుల నుంచి ప్రభుత్వం రికవరీ చేయనుందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ పెన్షనర్ల సమాచారం కోసం వివరించారు హైకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఇక మీదట హైకోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేదని హరి ఆశోక్ కుమార్ తెలిపారు

తక్షణమే స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించిన రాంబాబు

మెట్ పల్లి నవంబర్ 22 (వుదయం విలేఖరి) కోరుట్ల పట్టణానికి చెందిన వీరమల్ల ప్రసాద్ కూతురు కుమారుడు 18 నెలల బాబు (మెదక్ జిల్లా వాసి) బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు లింబాద్రి కుమారుడు మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాంబాబు వెంటనే స్పందించి వారి కవల పిల్లల ఆర్యన్ క్రిష్ణ అరుణ్యా జన్మదినం సందర్భంగా 20000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధితుల కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాంబాబు తో పాటు అతని మిత్రులు పాల్గొన్నారు

విద్యార్థులు విజయ ఢంకా..!

-విద్యార్థులను అభినందించిన బ్రిలియంట్ హై స్కూల్ కరస్పాండెంట్ వకంతుల అప్పారావు..

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/ (వుదయం ప్రతినిధి)

డోర్నకల్ మండలం కేంద్రంలో జడ్పీ హైస్కూల్లో జరిగిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు.. ఈ మండలంలో హైస్కూల్ విద్యార్థులు తరగతి, విభాగం జైన్, మొదటి చేసుకోగా తరగతి విభాగం అమూల్య, 10వ, సిద్ధార్థ్ పరీక్ష పోటీలో అన్ని ప్రభుత్వ పాఠశాల8,9,10, పాల్గొన్నారు..8వ నుంచి పర్వ్ స్థానం కైవసం తొమ్మిదో నుంచి కేటగిరి నుంచి జైన్,ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.. వరుసగా 8, 9, 10,వ తరగతి అన్ని విభాగాల నుండి బ్రిలియంట్ హై స్కూల్ మొదటి స్థానం నిలవడంతో త్వరలో జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్టు మండల చెకుముకి కోఆర్డినేటర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.. చెకుముకి పోటీల్లో విజయ ఢంకా మోగించిన విద్యార్థులను బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ వకంతుల అప్పారావు, ప్రిన్సిపల్ అప్సర బేగం,అభినందనలు తెలిపారు.. ఈ సందర్భంగా బ్రిలియంట్ హై కరస్పాండెంట్ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థుల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొదించుకోవాలన్నారు, జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్, విజయం సాధించాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

వన మహోత్సవంలో భాగంగా డివైడర్ మధ్యలో నాటిన మొక్కల కటింగ్...

-మొక్కల కటింగ్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ టీ మోహన్

మెట్ పల్లి నవంబర్ 22 (వుదయం విలేఖరి) వన మహోత్సవంలో భాగంగా నేషనల్ హైవే రోడ్డు డివైడర్ మధ్య లో నాటిన మొక్కలను శుక్రవారం కట్ చేస్తుండగా మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పరిశీలించారు అనంతరం ట్యాంకర్ ద్వారా డివైడర్ మధ్యలో నాటిన మొక్కలకు నీరు పోశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు మొక్కలకు నీరు పోయవలెనని పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ చెట్లను కటింగ్ చేస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని డివైడర్లపై పూల మొక్కలు పెట్టాలని బార్డర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు ప్రతి ఒక్కరు ఇంటి ముందర ఇంటి లోపల ఖాళీ స్థలంలో మొక్కలు నాటి ఆ మొక్కలకు ప్రతిరోజు నీరు పోయారని తెలిపారు మెట్పల్లి మున్సిపాలిటీని వన మహోత్సవంలో పచ్చదనంగా తీర్చిదిద్దుతామని పారిశుద్ధ్య విషయంలో మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ రైతు ఖాతాలో జమ...

-హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జువ్వాడి నర్సింగరావు కృష్ణారావు -లా చిత్రపటాలకు పాలాభిషేకం...

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భాగంగా సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ రైతు ఖాతాలోకి జమ చేసిన సందర్భంగా శుక్రవారం కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కురుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువు రైతులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ బోనస్ ఇచ్చిందని ఈ పథకంతో ఎకరాకి సన్న రకం వరి ధాన్యానికి రైతులకి 15వేల రూపాయల వరకు లబ్ధి చేకూరుతుందని హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్ ప్యాక్స్ చైర్మన్ చింతకుంట సాయి రెడ్డి పాక్స్ డైరెక్టర్ గడ్డం హనుమక్క మాజీ కేడీసీసీ డైరెక్టర్ నగునూరి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కెర రాజేష్ గోపిడి నారాయణ కురుమ తిరుపతి తొట్ల మహేష్ సుందరగిరి మధు డింగి సారం శివ రైతులు పొన్నాల లింగారెడ్డి ఇప్ప స్వామి కాలగిరి గంగారెడ్డి పెద్దిరెడ్డి రాజారెడ్డి నడిపన్న తదితరులు పాల్గొన్నారు

బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ...

-మున్సిపల్ కమిషనర్ టి మోహన్

మెట్ పల్లి నవంబర్ 22 (వుదయం విలేఖరి) జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ శుక్రవారం కోర్టు ముందర గల షెడ్యూల్ కులాల ఎస్సి బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంట సామాను రూము కిచెన్ రూమ్ టాయిలెట్స్ లను పరిశీలించినారు అనంతరం మధ్యాహ్న భోజనంలో విద్యార్థినిలతో సహపంక్తి భోజనం చేశారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ బాలికల వరుసతి గృహంలో వంట సామాను రూము కిచెన్ రూమ్ టాయిలెట్స్ బెడ్రూమ్స్ పరిశీలించడం జరిగిందని బియ్యం పప్పు ధాన్యాలు వంట సామాన్ పరిశుభ్రంగానే ఉన్నవని బాలికల వసతి గృహం లోపల బయట పరిశుభ్రంగా ఉంచుతున్నారని తెలిపారు వసతి గృహమును పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు చేశారు ఈకార్యక్రమంలో డిఈ నాగేశ్వరరావు హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ టి శ్రీలత విద్యార్థినిలు పాల్గొన్నారు

ఉచిత గుండె వైద్య శిబిరం...

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 15వ వార్డు కౌన్సిలర్ అడేపు మధు ఆధ్వర్యంలో కరీంనగర్ మేడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక భీముని దుబ్బ లో గల సాయి జీనియస్ హై స్కూల్ లో ఏది 24 11 2024 ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించబడును కావున కోరుట్ల పట్టణ పరిసర గ్రామ ప్రజలు ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాలని 15 వార్డు కౌన్సిలర్ ఆడెపు కమల మధు దంపతులు కోరారు

సామాజిక,ఆర్థిక కుల గణన సర్వే డాటా ఆన్లైన్ లో ఎంట్రీ పై శిక్షణ

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 22(వుదయం ప్రతినిధి) సామాజిక,ఆర్థిక , విద్యా, రాజకీయ, కుల గణన సర్వే పై శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో పలిమెల, మహాదేవపూర్ మండలాల కంప్యూటర్ ఆపరేటర్లకు మరియు ఎన్యుమరేటర్ కం ఆపరేటర్లకు,భూపాలపల్లి జిల్లా ఎంపీఎస్ఓ,శివకృష్ణ ఆన్లైన్ డాటా ఎంట్రీ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆపరేటర్ వారికి కేటాయించిన డాటా ఎంట్రీ సెంటర్లో ప్రతిరోజు సుమారుగా 25 సర్వే ఫారములు నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు డాటా నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని అంతే కాకుండా డాటా నమోదు సమయంలో సంబంధిత ఎన్యుమరేటర్ తప్పనిసరిగా కంప్యూటర్ ఆపరేటర్ ప్రక్కన ఉండి తప్పులు లేకుండా డాటా నమోదు చేయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్ , పలిమెల మండల ఎంపీడీవో ఎన్ .శ్రీనివాస్, తహసిల్దార్ ఎస్ డి సర్వర్, సూపర్వైజర్ ఆఫీసర్లు, ఎన్యుమరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

రాజోలి ప్రభుత్వ పాఠశాలలో సొంత ఖర్చులతో మరమ్మతులు చేయిస్తున్న

మాన్ దొడ్డి హసన్

అలంపూర్ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో గద్వాల్ జిల్లా అధ్యక్షుడు హసన్ మండల కేంద్రమైన రాజోలిలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలను పర్యవేక్షించడానికి వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న పరిస్థితులను చూసి చలించిపోయారు. తన సొంత ఖర్చులతో ఎవ్వరి నుంచి ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం ఆశించకుండా 20 ఫ్యాన్లు, 30 బల్బులు, వాటర్ ఫిల్టర్, పాఠశాల మొత్తానికి కరెంటు వైరింగ్ చేయించడమే కాకుండా అక్కడ ఉన్న కాంపౌండ్ వాల్ పడిపోవడం వల్ల కుక్కలు, పందులు పాఠశాలకు వస్తున్నాయని దానిని కూడా నూతనంగా నిర్మిస్తున్నాడు. జెసిబిని పిలిపించి పాఠశాలలో అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలను అంతా పరిశుభ్రం చేయించడం జరిగింది. ప్రభుత్వ ఉన్నత అధికారులే ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోవడం లేదు. స్థానికులు కలెక్టర్ దృష్టికి సమస్య ను తీసుకొని వెళ్ళినా కూడా ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. కానీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని దాదాపుగా లక్ష రూపాయల వరకు వెచ్చించి సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయిస్తున్న హసన్ మానవత్వాన్ని చూసి అందరూ అభినందనలు తెలుపుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు నాసిరకం బియ్యం సరఫరా.. అధికారులపై చర్యలేవీ..?

గద్వాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే బియ్యం పై సివిల్ సప్లై గోదాం లలో అధికారుల పర్యవేక్షణ కరువయ్యింది. అక్కడ ఉద్యోగం చేస్తున్న క్వాలిటీ కంట్రోల్ చెక్ చేస్తున్న వాళ్ళు ఏం చేస్తున్నారంటూ ఉపాధ్యాయ సంఘాలు మండి పడుతున్నాయి. బియ్యం క్వాలిటీ చెక్ చేయకుండా అవి పాఠశాలల్లోని పిల్లలు తినడానికి పనికి వస్తాయో లేదో చూడకుండా సివిల్ సప్లై అధికారులు బియ్యం పంపిణీ చేస్తున్నారని, కొన్ని సార్లు పురుగులు పడిన బియ్యం వస్తున్నాయని, అన్నం వండితే గడ్డ కడుతుందని మధ్యాహ్న భోజనం చేసే మహిళలు ఉపాధ్యాయులను అంటున్నారని, ఏదైనా జరగరానిది పాఠశాలలో జరిగితే ఉపాధ్యాయులను బాధ్యుల్ని చేయడం సరికాదు అంటూ ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకం బాధ్యతలు వేరేవారికైన ఇస్తే బాగుంటుందని ఉపాధ్యాయులు ఒక దినపత్రికకు తెలియజేశారు. పాఠశాలలో క్లాసులు చెప్పాలా లేక మధ్యాహ్న భోజనం ఎలా ఉందో చూసుకోవాలా నాసిరకం బియ్యం ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్న సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం మాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము ఇంట్లో వండుకుని తింటాం.. కానీ బియ్యం ఇలాంటివి కాదు : వంట ఏజెన్సీలుప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండే వంట ఏజెన్సీలు సైతం బియ్యం సరఫరాపై మండి పడుతున్నారు. పాఠశాలకు వచ్చే బియ్యం నాసిరకం బియ్యం వస్తున్నాయని ఒక్కోసారి పురుగులు ఉన్న బియ్యం వస్తున్నాయని అయినా ఆ బియ్యాన్ని క్లీన్ చేసి వండినా గడ్డ కడుతుందని అలాంటి ఆహారం విద్యార్థులు తింటే ఏమైనా జరిగే అవకాశం ఉంటుందని వాపోతున్నారు. ఒక్కోసారి బాధ్యులం మేము కాకపోయినా పిల్లల తల్లిదండ్రులతో, పాఠశాల ఉపాధ్యాయులతో తిట్లు పడాల్సి వస్తుందని వంట ఏజెన్సీ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని వినతి

ధర్మపురి,నవంబర్22(వుదయం విలేఖరి):ధర్మపురి పట్టణంలోని గోదావరి నదీ తీరంలో ఉన్న గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ధర్మపురి గంగపుత్రులు శుక్ర వారం ఎమ్మేల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి ఒడ్డున నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవాలయానికి సంబంధించిన మిగిలిపోయిన పనులను పూర్తి అయ్యేలా చూడాలని అదే విధంగా ఫిషరీష్ కు సంబంధించి అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలని కోరగా ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

వరి క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లించాలి

మక్తల్, నవంబర్ 22(ఎ.ఎం.ఎస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు వరికి రూ. 500 రూపాయలు బోనస్ చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు డిమాండ్ చేశారు. శుక్రవారం మక్తల్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసులు అమలు చేయాలని, పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న యువ నాయకుడు ముడుగు ప్రవీణ

జన్నారం,నవంబర్ 22(వుదయం విలేకరి) నిరుపేద వృద్ధులకు యువ నాయకుడు ముడుగు ప్రవీణ్ దుప్పట్లు పంపిణీ చేశారు.జన్నారం పట్టణంలో ఎటువంటి ఆదరణకు నోచుకోని నిరుపేద వృద్ధులకు బీజేవైఎం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ దుప్పట్లు పంపిణీ చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక బస్టాండ్,అంగడి బజార్ ఏరియాలలో నిరాదరణకు గురైన వృద్ధులకు దుప్పట్లను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా వారికి దుప్పట్లను అందించామన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థులు

లక్షెట్టిపేట నవంబర్ 22 :(వుదయం ప్రతినిధి):-రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు ఈనెల 23, 24 తేదీల్లో రంగారెడ్డిలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అండర్-19 బాలికల విభాగము నుండి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాల/ కళాశాల, లక్షెట్టిపేట నుంచి ఎ. నందిని, కె. శ్రీవల్లి, ఎం. స్పందన విద్యార్థినిలు ఎంపికైనారు.

రాష్ట్రస్థాయి అండర్-19 కబడ్డీ క్రీడలకు ఎంపికైన, తమ కళాశాల విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ కే. రమా కళ్యాణి, వైస్ ప్రిన్సిపాల్ కే. మహేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీలత, పి ఇ టి లు రమాదేవి, మమత ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయేదర సిబ్బంది అభినందించారు.

గోదావరి మహాహారతి పోస్టల్ ఆవిష్కరణ

ధర్మపురి నవంబర్ 22(వుదయం విలేకరి):దక్షిణ కాశీగా ప్రసిద్ధి కాంచిన ధర్మపురిలో గతలో 13 సంవత్స రాలు గా గోదావరి మహా కార్యక్ర మం నిర్వహించడం జరుగుతుం దని,

దానిలో భాగంగా శుక్రవారం బీజేవీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవాలయం ముందు గోదావరి మహా హారతి పోస్టర్లను రాష్ట్ర కో కన్వీనర్ దామోర రామ్ సుధాకర్ ఆవిష్కరించారు.అనం తరం ప్రచారం వాహనాన్ని జెండా ఊపి ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా దామోర రామ్ సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన శనివారం రోజున సాయంత్రం 4:00 గంటలకు గోదావరి మహా హారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైదిక స్మార్త జ్యోతిష పౌరాణికులు బ్రహ్మ శ్రీ పాలెపు భరత్ శర్మ, జిల్లా కన్వీన ర్ పిల్లి శ్రీనివాస్,సంగీ. నరసయ్య, కస్తూరి రాజన్న, బెజ్జారపు లవన్, బండారి లక్ష్మణ్, దొనకొండ నరేష్, నల్లమాసు వైకుంఠం,గాజు భాస్క ర్,తిరుమందాస్ సత్యనారాయణ, అప్పం మల్లేష్,దివిటి శ్రీధర్,పల్లేర సురేందర్, కాశిట్టి హరీష్,నవీన్ పాల్గొన్నారు.

ఆరోగ్యం కోసం ఐశ్వర్య ఉత్పత్తులు వాడటం అలవాటు చేసుకోవాలి

ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధ్యక్షుడు సంతోష్

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22(వుదయం):ఆరోగ్యం కోసం ఐశ్వర్య ఉత్పత్తులు వాడటం అలవాటు చేసుకోవాలి అని ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధ్యక్షుడు సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిజాంబాద్ రోడ్డు వాణి నగర్ చౌరస్తా లో, ప్రముఖ వ్యాపారవేత్త లింగ శివరాం కిషోర్ ఆరోగ్య ఐశ్వర్య రైస్, దంపుడు బియ్యం , దంపుడు బియ్యం తో తయారైన ఇడ్లీ రవ్వ, ఉప్మా రవ్వ, దంపుడు బియ్యంతో తయారైన వరి పిండి, బ్రౌన్ కలర్ లో ఉండే చక్కర, దంపుడు బిపిటి బియ్యం, దంపుడు జైశ్రీరామ్ బియ్యం, ఐశ్వర్య బెల్లం పౌడర్,మరెన్నో రకాల, ఉత్పత్తులను ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మన జగిత్యాల పట్టణంలో షోరూమ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం మాట్లాడుతూ, బయట దొరికే బియ్యం దరకే ఐశ్వర్య బియ్యం దొరకడమే కాకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించి ఐశ్వర్య గ్రూప్ అఫ్ కంపెనీస్ వారు నాణ్యమైన సరుకులు, రైస్ ఉత్పత్తులు అందిస్తున్నారని,అన్నారు. ఈ కార్యక్రమంలో లింగ శివరాం కిషోర్, ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధ్యక్షుడు సంతోష్, లింగ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన కులాలు సమస్యలను పరిష్కరించాలి

బీసీ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో రాష్ట్రంలో, వెనుకబడిన కులాలు సామాజికంగా విద్యాపరంగా స్థితిగతులను సమస్యను పరిష్కరించ నిర్వహించిన సమావేశంలో బీసీ కమిషనర్ కి గద్వాల బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గం వివిధ కులాలు బోయ వాల్మీకి, తెలుగు ముదిరాజ్, వడ్డెర, రజక, కుమ్మరి, ఉప్పరి కుల సంఘం నాయకులు లతో కలిసి బీసీ కమిషనర్ కు వినతి పత్రంను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో గద్వాల ప్రాంతం లో బీసీలు వెనుకబడి కులాలను ప్రభుత్వము ప్రాధాన్యత కల్పించాలని కోరారు. గద్వాల ప్రాంతంలో బోయ వాల్మీకి సామాజిక వర్గం కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీలుగా గుర్తిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. గతంలో అసెంబ్లీ సమావేశంలో కూడా వాల్మీకి జాబితాలను ఎస్టీ జాబితా చేరాలని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. బీసీ కమిషనర్ వాల్మీకి ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా సమస్యను ప్రభుత్వం దృష్టికి త్వరగానే తీసుకువెళ్లి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని కమిషనర్ కు కోరారు.

అదేవిధంగా మా ప్రాంతంలో ముదిరాజ్ కులస్థులు కూడా చాలా వెనుకబడి వారికి సరైన వసతికి లేక కులవృత్తి పైన ఆధారపడి ఉన్న వారికి ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. వారికి సరైన సౌకర్యాలు లేక వారు ఆర్థికంగా అభివృద్ధి చెందలేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. బి సి. డి నుండి బీసీ.ఏ లోకి మార్చాలని కోరారు. ముదిరాజ్ కులస్తులకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి ప్రభుత్వం తరఫున ఆర్థిక రుణాలను మంజూరు చేయించాలి. ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లి త్వరగా వీరి సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ద్వారా కోరడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా వడ్డే, రజక, కుమ్మరి, ఉప్పరి కుల కూడా కుల గణనను చేసి కుల వృత్తుల పైన ఆధారపడి జీవిస్తున్న వారికి కూడా ప్రభుత్వం తరఫున ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సాహం కల్పించాలి. వారి సమస్యలను త్వరగా ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకువెళ్లి వారిని కూడా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని మీ ద్వారా కోరడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన కుల గణన క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ కులానికి సంబంధించిన వారి పూర్తి వివరాలను సేకరించి అన్ని కులాలను అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ మురళి, నాయకులు వంట భాస్కర్,దౌలన్న లక్ష్మన్న, నారాయణ ,గద్వాల తిమ్మప్ప, నాగశంకర్ , ఆంజనేయులు, గువ్వల గోపాల్, పాండు,హరి, కొత్త గణేష్, నాయకులు వివిధ కులాలు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన - సరితమ్మ

గద్వాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)హైదరాబాదు నగరంలోని తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మర్యాద పూర్వకంగా కలిసి, త్వరలోనే గద్వాల మెడికల్ కాలేజ్, కేటిదొడ్డి మండలం కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రారంభోత్సవం, ఐటిఐ కళాశాల అసంపూర్తి పనుల అభివృద్ధి పనులను చేపట్టాలని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి చర్చించి, గద్వాల ప్రాంత పలు అభివృద్ధి పనులను శంకుస్థాపనకు ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించాలని కోరారు.

కార్తీక వనభోజనాలకు మేయర్ కు ఆహ్వానం...

కుత్బుల్లాపూర్, నవంబర్ 22,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ నాగదేవత ఆలయ ధర్మకర్త మేకల నాగేశ్, సభ్యులు వారి ఆద్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలని మేయర్ కు వినతి...

కుత్బుల్లాపూర్, నవంబర్ 22,(వుదయం ప్రతినిధి), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీ ఎస్ ఆర్) కార్యకలాపాలలో భాగంగా ఆయా పాఠశాలలకు మౌలిక సదుపాయాలు అందించడం ఇతర అనుబంధ మద్దతు ప్రతిపాదన కొరకు కృషి చేయగలరని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మేయర్ సానుకూలంగా స్పందిస్తూ మౌలిక సదుపాయాల రూప కల్పనకు, అదే విధంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎంవీవీ రామకృష్ణ, ప్రగతి నగర్ హెచ్.ఎం చెన్నయ్య, సీనియర్ ఉపాధ్యాయులు, పిఆర్టియు యూనీయన్ సభ్యులు నర్సింహులు, సుమలత,తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ లెక్చరర్ గా ఎంపికైన ప్రధానోపాధ్యాయుడు

పెద్దపల్లి జిల్లా: నవంబర్ 22, (వుదయం) ప్రతినిధి కాల్వ శ్రీరాంపూర్ మండలం లక్ష్మం పూర్ గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు మాదం రవీందర్ గురువారం రోజున టీజీపీఎస్సీ విడుదల చేసిన ఫలితాలలో జూనియర్ లెక్చరర్ గా ఎంపికైనారు ఈ సందర్భంగా లెక్చరర్ గా ఎంపికైన ప్రధాన ఉపాధ్యాయుని కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారి మహేష్ శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ కుమార్ ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు

శ్రీచక్రాలకు పూజ చేయడం పూర్వజన్మ సుకృతం

లలితామాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22(వుదయం) :శ్రీచక్రాలకు కుంకుమ పూజ చేయడం మహిళల పూర్వజన్మ సుకృతమనిపొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య తెలిపారు.శ్రీ చక్రాలకు కేవలం మహిళలే పూజలు చేయాలని, పురుషులకు అవకాశాలేదని పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితమత ఆలయంలో చెల్లం స్వరూప ఆధ్వర్యంలో శుక్రవారం సుహాసినులు 108 శ్రీచక్రాలకు కుంకుమ పూజ, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి, లలితా సహస్రనామ పారాయణం గావించారు. అనంతరం అమ్మవారికి మహిళలు ఒడిబియ్యం సమర్పించారు.ఈ సందర్భంగా చెల్లం స్వరూప మాట్లాడుతూ ప్రతి రోజు ఆలయానికి వెళ్లి దైవదర్శనం చేసుకుని నియమ నిష్ఠలు పాటిస్తే ఆ కుటుంబాలను దేవుడు చల్లగా చూడడమే కాకుండా బాధలనుండి రక్షిస్తాడాని చెప్పారు.శ్రీచక్రాలకు కేవలం సుహాసీనులే కుంకుమ పూజ చేయడం మహిళలు అదృష్టంగా భావించాలన్నారు.దైవనామస్మరణ,ఆలయ దర్శనం చేయడం వల్ల మనిషికి తెలియని శక్తి వస్తుందని చెల్లం స్వరూప వివరించారు. భక్తుల లలిత సహస్రనామ పారాయనంతో అలయంతో పాటు చుట్టుపక్కల ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాంపట్టి సులోచన రవీందర్, బొనగిరి రాం నారాయణ, మహేందర్,పెద్ది అశ్విని,వనజ, వుటూరి కల్యాణి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పోలాస పొలస్తేశ్వర ఆలయంలో పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పూజలు

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22(వుదయం):కార్తీక మాసం పురస్కరించుకుని పొలస్తేశ్వర దేవాలయంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈసందర్భంగా అర్చకులు స్వామి వారి ప్రసాదం శేషావస్త్రం ఆలయ అధికారులు అందించి సత్కరించారు.

అనంతరం ఆలయ ప్రాంణంలోనే మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అయ్యప్ప దీక్ష పరులకు, భక్తులకు భిక్ష ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్ పర్సన్ హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మెట్టబట్టి మరియు మాజీ చైర్మన్ గిరి నాగభూషణ, మరియు నాయకులు మరియు భక్తులు తదితులున్నారు.

స్టెనో/టైపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా జడ్జి గంటా కవితా దేవి

గద్వాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జోగులాంబ గద్వాల్ లో స్టెనో/టైపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి,చైర్మన్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్టెనో /టైపిస్ట్ 1 (జనరల్),రికార్డ్ అసిస్టెంట్ 1 పోస్ట్ (జనరల్)డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీకి అభ్యర్థులు దరఖాస్తులు రిజిస్టర్డ్ పోస్ట్ లేదా కూరియర్ ద్వారా ఈ నెల 28 సాయంత్రం 5 గంటలలోగా చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు ప్రాంగణం జోగులాంబ గద్వాల్ జిల్లా కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులపై స్టెనోగ్రాఫర్,రికార్డు అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తు అని స్పష్టంగా రాయాలన్నారు. స్టెనోగ్రాఫర్/టైపిస్టు పోస్టుకు అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఆర్ట్స్, సైన్స్, కామర్స్ లేదా న్యాయశాస్త్రంలో డిగ్రీ సాధించాలన్నారు. అలాగే, టైపింగ్, షార్ట్‌హ్యాండ్ (120 డబ్ల్యు పి ఎమ్)లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలాని అన్నారు. రికార్డు అసిస్టెంట్ పోస్టుకు 10వ తరగతి లేదా దానితో సమానమైన విద్యార్హత అవసరమని అన్నారు. దీంతోపాటు ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.800,ఎస్సీ,ఎస్టీలు రూ.400 డీడీ రూపంలో ది సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, జోగులాంబ గద్వాల్ పేరున చెల్లించి డీడీ జతపర్చాలని పేర్కొన్నారు. రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఓరల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు, వివరాలకు (https://ecourts.gov.in/JogulambaGadwal) సంప్రదించాలని తెలిపారు.

ఎస్.ఎస్.సి స్పాట్ బిల్లులు చెల్లించండి

2025 ఎస్. ఎస్. సి స్పాట్ ను బహిస్కరిస్తాం

రెండు సంవత్సరాలు గడుస్తున్నా రెండు స్పాట్ బిల్లులు చెల్లించకపోవడం పై ఎస్ టి యు అసహనం..

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (వుదయం)పదవ తరగతి పరీక్ష జవాబు పత్రాలు దిద్ది రెండు సంవత్సరాలు గడుస్తున్నా రెండు స్పాట్ బిల్లులు ఇంతవరకు చెల్లించకపోవడంపై స్టేట్ టీచర్స్ యూనియన్ఎస్ టి యు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023, 2024 స్పాట్ బిల్లులు పెండింగ్ లో ఉన్నందున ఈ సారి ఏప్రిల్ లో జరగబోయే 2025 ఎస్ ఎస్ సి స్పాట్ కార్యక్రమాన్ని బహిష్కరించనున్నట్లు వారు హెచ్చరించారు.గతంలో ఎస్ ఎస్ సి పరీక్ష పేపర్లు దిద్దిన వెంటనే చివరి రోజు రెమ్యూనరేషన్ క్యాష్ రూపంలో చెల్లించేవారని, కానీ చిన్న జిల్లాలు ఏర్పడినా కూడా ఇంత ఆలస్యం కావడం దేనికని ప్రశ్నించారు?ఇదే విషయమై పలు మార్లు జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదించగా మా దగ్గర ఏమీ లేదని ఈ కుబేర్ లోనే పెండింగ్ లో ఉన్నాయని చెప్పడం సబబు కాదన్నారు.స్పాట్ కు హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడానికి ముందుండే విద్యాశాఖాధికారులు రెమ్యునరేషన్ చెల్లింపులో మాత్రం చొరవ తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు..సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం హైదారాబాద్ లోని కాచిగూడ లోని ఎస్టీయు భవన్ లో రాష్ట్ర సంఘ అధ్యక్షులు పర్వత రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్ లకు జగిత్యాల జిల్లా శాఖ వినతి పత్రం సమర్పించారు..అలాగే రాష్ట్రవ్యాప్తంగా అప్ గ్రేడ్ కాకముందు ఖాళీగా ఉన్న 900 స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ పోస్టులు ఎస్జీటీ మరియు భాషా పండితుల ఉమ్మడి సీనియారిటీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు . పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి డిఈడి లేదా బిఈడి ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన పండిత పిఈటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్ గా అప్ గ్రెడ్ చేసి భాషా పండిత , పిఈటి లకు అందరికీ పదోన్నతులు కల్పించాలని ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాలెపు శివరామకృష్ణ ఉన్నారు.

ముగిసిన సిపి ఐ (ఎం) మూడవ మహాసభలు.

సిపి ఐ (ఎం)జిల్లా నూతన కమిటీ ఎన్నిక.

జిల్లా కార్యదర్శిగా బండ్ సాయిలు ఎంపిక.

పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి .

సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్



నవంబర్ 22 భూపాలపల్లి వుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ జరిగిన సిపిఐ ఎం మూడవ మహాసభలు ముగిసాయి. సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జే .వెంకటేష్ మాట్లాడుతూ .కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగాడుతూనే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు అందించడంతోపాటు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని సిపిఐ (ఎం)రాష్ట్ర కమిటీ నాయకులు జె వెంకటేష్ డిమాండ్ చేశారు.

శుక్రవారం జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ సింగరేణి కమిటీ హాల్లో 2వ రోజు జరిగిన సిపిఐ(ఎం) 3వ మహాసభల అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు జె . వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనేక విధ్వంసాలకు పాల్పడుతుందన్నారు. ప్రజలకు ఉపయోగపడే పలు కంపెనీలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. సింగరేణి బొగ్గు బ్లాగులను కేంద్ర ప్రభుత్వం వేలం వేసే పద్ధతిని నిలుపుదల చేయాలని సింగరేణి ప్రాంతంలో ఉన్న బొగ్గు బ్లాక్లను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. జిల్లాకు రైల్వే మార్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని,సింగరేణి జెన్కో ఆధారిత పరిశ్రమలైన బొగ్గు శుద్ధి కర్మాగారం ఎరువుల కర్మాగారం, సిమెంటు కర్మాగారం ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం చెప్పిన విధంగా పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి 10 లక్షల రూపాయలు ఇచ్చి ప్రధాని ఆవాస్ యోజన పథకం కింద ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన సందర్భంగా సంబరాలు జరుపుతున్నారు కానీ ప్రజా సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సిపిఐ (ఎం) జిల్లాలో పెరుగుతూ, సమరశీల పోరాటాలు చేస్తూ,ప్రజల పక్షాన ఎర్రజెండా ఎప్పటికీ అండగా ఉంటుందని నిరంతరం ఉద్యమాలు చేపడుతుందన్నారు. జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. విద్య, వైద్య సౌకర్యం ప్రజలందరికీ ఉచితంగా అందించాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రైవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పకడ్బందీగా అమలు చేయాలని, దళితులు గిరిజనుల మహిళలు మైనార్టీలపై జరిగే దారుణం కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేయాలన్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి కొత్త కొలువులు ఇవ్వాలని, సింగరేణి, జెన్ కో, మేడిగడ్డ అన్నారం పరిశ్రమలు ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇచ్చి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వెంటనే అందజేయాలన్నారు. జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ, జవహర్ నగర్, రాజీవ్ నగర్, బాంబుల గడ్డ సిఆర్ నగర్, శాంతినగర్ కాలనీ వాసులకు ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంపేటి రాజయ్య, చెన్నూరు రమేష్, పోలం రాజేందర్, వి. రాజయ్య, గుర్రం దేవేందర్, సంఘం ప్రీతి ఆతుకూరి శ్రీకాంత్, వందమంది మహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేయడం చట్టరీత్య నేరం

గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు

జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కువర్ ఐపీఎస్ జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (వుదయం)

జగిత్యాల పట్టణ లో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో మహిళల రక్షణ,ఈవ్ టీజింగ్,ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ హాజరై దిశానిర్దేశం చేసినారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...విద్యార్థిని, విద్యార్థులు ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకరావలన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని,కలశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపినారు. విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని,తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం,వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదు అని తెలిపినారు.విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు.ర్యాగింగ్ చేయడం నేరమని,ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకరావలన్నారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలాంటి వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినిలు మౌనం విడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని,నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకున్నప్పుడే మరింత భద్రత కల్పించగలుపుతామని,మహిళలు,విద్యార్థినిలు జిల్లా షీ టీమ్ కు పిర్యాదు చేసినచో చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సైబర్ మోసాలు ఎక్కువ అయ్యాయని వీటిపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ప్రిన్సిపాల్ సయ్యద్ సైఫుల్లా ఖాద్రి కళాశాల విద్యార్థిలు పాల్గొన్నారు.

అమరేశ్వర స్వామివారి ఆలయం మంటలు

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 22(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవ్‌పూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో ప్రఖ్యాత అమరేశ్వర స్వామివారి ఆలయంలో గురువారం మంటలు చెలరేగాయి గ్రామంలోని ఆలయంలో రోజూ భక్తులు ఆలయానికి వస్తుంటారు. ప్రత్యేక పూజలు చేస్తుంటారు. కార్తీకమాసం కావడం వల్ల భక్తుల తాకిడి రోజువారీ కంటే అధికంగా ఉంటోందని ప్రజలు అంటున్నారు ప్రాంగణంలో గల ఉపాలయాల్లో ఒకటైన ఆంజనేయ స్వామి గర్భగుడిలో అంతుచిక్కని విధంగా అగ్నికీలలు వ్యాపించాయి అని. హనుమంతుడి విగ్రహం పూర్తిగా దగ్ధమైంది. మంటలు చెలరేగినట్లు విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు హుటాహుటిన ఆలయానికి చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు మంటల వల్ల గర్భగుడి మొత్తం పొగచూరింది. అక్కడి వస్తువులు, పూజా సామాగ్రి అగ్నికి మొత్తం అహూతి అయింది. స్వామివారి వస్త్రాలు కాలిపోయాయి. ఇది ప్రమాదమా? లేక కుట్రా అనేది తేలట్లేదు. ఉద్దేశపూరకంగా ఎవరైనా నిప్పంటించి ఉంటారా? లేక దీపాల వల్ల మంటలు అంటుకుని ఉంటాయా? అనేది నిర్ధారణ కావట్లేదు హనుమంతుడి విగ్రహం మాత్రమే ఉన్నట్టుండి మంటల బారిన పడటం పట్ల గ్రామస్తుల్లో భయాందోళనలు వ్యక్తమౌతోన్నాయి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అంజన్న విగ్రహం దగ్ధం కావడం ఊరికి అరిష్టం అనే ప్రజలలో ఆందోళన నెలకొంది విషయం తెలుసుకున్న కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి,మహాదేవపూర్ సిఐ రామచంద్ర రావు, ఎస్సై పవన్ పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి ఆలయ పరిసరాలు పరిశీలించి ఆలయంలో మంటలు ఏ విధంగా చిల్లరగాలనే ఘటనపై విచారణ చేపడుతున్నారు.

పేదింటి ఆడ పిల్లలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఒక వరం లాంటిది

మెదక్, (2024 నవంబర్ 22 వుదయం ప్రతినిధి : శుక్రవారం శంకరంపేట ఆర్ మండలంలో కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా శంకరంపేట ఆర్ మండలంలో కోటి 60 లక్షల రూపాయలతో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి సంబంధించి చెక్కులు పంపిణీ చేశామని, అలాగే సీఎంఆర్ఎఫ్ 6 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు వివరించారు. మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసే ప్రభుత్వం అని చెప్పారు . జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని 470 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు చేసి రైతులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలో శుక్రవారం జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ప్రమాదంలో మరణించిన వారికి సానుభూతి తెలియజేస్తూ మరణించిన వారికి పోస్టుమార్టం తొందరగా నిర్వహించి బాడీ త్వరగా అప్ప చెప్పే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్సలు అందించి త్వరగా కోలుకునే విధంగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, రాజిరెడ్డి, గంగా, నరేందర్, రమేష్ గౌడ్, జీవన్, బిక్షపతి, రాజశేఖర్, శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలను ఇవ్వాలి

ఏవో వీరభద్రప్ప కి వినతిపత్రం అందజేసిన ఐ ఎఫ్ టి యు కార్మిక సంఘం

గద్వాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)గద్వాల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలను ఇవ్వాలి (ఐ ఎఫ్ టి యు) కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో ఏవో వీరభద్రప్ప కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు. కార్మిక సంఘం జిల్లా కోశాధికారి జమ్మిచెడ్ కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ (ఐ ఎఫ్ టి యు) అనుబంధం గద్వాల్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1000 మంది కార్మికుల జీతాలు 5,నుంచి 8 నెలల వరకు జీతాలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ సంక్షేమాలు కార్యక్రమాలకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నది,కానీ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ఇచ్చే జీతం 9500 మాత్రమే ఇంత తక్కువ వేతనంతో ప్రభుత్వం పని చేయిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి అధికారంలో వచ్చింది. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది, రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక కులగన సర్వేలో గ్రామపంచాయతీ వర్కర్స్ గ్రామాలకు వస్తున్న అధికారులకు నిత్యం అందుబాటులో ఉంటూ సర్వే సజావుగా నడవడానికి తోడ్పాటును అందిస్తున్నారు. ప్రతిరోజు కార్మికులు 10 గంటలు పనిచేస్తున్నరు
తక్షణమే కార్మికుల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో పి డి ఎస్ యు. జిల్లా అధ్యక్షులు హాలింపాషా, గ్రామపంచాయతీ కార్మికులు యశోదమ్మ, వెంకటేశ్వరి, మహాబూబ్, పెద్దయ్య, దావీద్,రాఘవేంద్ర, గిడ్డయ్య ఆంజనేయులు, దేవన్న, శివ రాముడు, చిన్నరాజు, శేషన్న ఆంజనేయులు, గిడ్డయ్య, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 6న వరంగల్ నగరంలో జరిగేజనసభను విజయవంతం చేయండి.

నవంబర్ 22 భూపాలపల్లి వు దయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లాటేకుమట్ల మండల కేంద్రంలో.సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూవరంగల్ నగరంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ పీపుల్స్ మార్చ్ జనసభను వచ్చేనెల డిసెంబర్ 6న నిర్వహిస్తున్నాము. దేశంలో ఒక రకంగా ఎమర్జెన్సీ అమలవుతున్న పరిస్థితి ఫాసిస్టుశక్తుల ప్రమాదం పెరుగుతుంది పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు ఈ నేపథ్యంలో వరంగల్ నగరంలో జన సభను నిర్వహిస్తున్నాం అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనివిజయవంతం చేయాలని చెప్పేసి విజ్ఞప్తి చేస్తా ఉన్నాం... ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సదానందం సాదా శ్రీనివాస్ కార్మిక సంఘ నాయకులు పొన్నం బుచ్చయ్య శంకరాభరణం స్వామి సారయ్య సమ్మయ్య పాల్గొన్నారు.

నార్సింగి లో కుటుంబ సర్వే 96 శాతం పూర్తి

మెదక్, (2024 నవంబర్ 22 వుదయం ప్రతినిధి : నార్సింగి మండలంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే 96 శాతం పూర్తయిందని మండల ఎంపీడీఓ ఆనంద్ తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా కొనసాగుతుందని, మిగిలిన కుటుంబాల సర్వేలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. మండలంలో మొత్తం 5273 కుటుంబాలు ఉండగా అందులో 5102 కుటుంబాల సర్వే పూర్తి అయినట్లు తెలిపారు. నేటి నుంచి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

జిల్లాలో ప్రత్యేక ఓటు నమోదుకు 23, 24 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ నవంబర్ 22(వుదయం ప్రతినిధి)ఓటు నమోదుకు నవంబర్ 23, 24 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 880 పోలింగ్ కేంద్రాల్లో నవంబర్ శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. %వవ జశీవతీం.వషఱ.స్త్రశీజ.ఱఱ% ద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు. ఓటరు ప్రత్యేక సవరణ కార్య హెల్ప్ లైన్ మొబైల్ యాప్ లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025 లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 1.1.2025 నాటికి 18 సంవత్సరాల వయసు నిండుతున్న వారు ఫాం-6లో ఓటు నమోదుకు ఆన్ లైన్ లో, ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలిపేందుకు ఫారం-7, సవరణలు, నివాస గృహం మార్పు, కొత్త ఫొటో గుర్తింపు కార్డు, దివ్యాంగులుగా గుర్తించేందుకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 28 వరకు అందిన దరఖాస్తులను డిసెంబర్ 24 నాటికి పరిష్కరిస్తారని అన్నారు. 2025 జనవరి 6న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. తుది జాబితాలో ఓటరుగా పేరు నమోదు కావాలంటే ఈనెల 28 దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.జిల్లాలో కొనసాగనన్న ప్రత్యేక నమోదు ఓటర్ కార్యక్రమాన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

కుళ్లిన గుడ్లు పంపిణీ చేస్తే పోషకాలు అందేనా.?

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 22(వుదయం ప్రతినిధి)
అంగన్వాడి సెంటర్ లో కుళ్లిన పురుగుల గుడ్లు పంపిణీ చేస్తే గర్భిణీలకు చిన్నారులకు పోషకాలు అందేనా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మహాదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఓ అంగన్వాడి సెంటర్లో బాలింతలకు పంపిణీ చేసిన గుడ్డు లో ఆకుపచ్చ రంగులో కుళ్ళి పోయి పురుగులు రావడంతో భయభ్రాంతులకు గురై అంగన్వాడి సెంటర్ లో సమాచారం ఇద్దామంటే అంగన్వాడి టీచర్అందుబాటులో ఉండకపోవడంతో అంగన్వాడికి సంబంధించిన పేరెంట్స్ గ్రూపులో పురుగులు వచ్చిన గుడ్డు ఫొటోను పోస్ట్ చేసినట్లు తెలిసింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే తనం దృఢంగా ఉండాలని ఉద్దేశంతో పౌష్టికాహారాలను ప్రభుత్వం ద్వారా ఉచితంగా అంగన్వాడి సెంటర్ల ద్వారా అందించే కార్యక్రమాలు చేపడుతుంటే పంపిణీ చేసిన గుడ్లు నాసిరకంగా ఉండడంతో ప్రభుత్వ ఆశయాలు నీరుగారినట్లే కదా అని ప్రజలనుకుంటున్నారు సంబంధిత సెంటర్లో మహిళలకు గర్భిణీలకు ఈ నెల మొదటి వారంలోనే బాలామృతం తో పాటు గుడ్లను పంపిణీ చేశారు అవగాహన లేనివారు నాసిరకమైన గుడ్లను మహిళలు చిన్నారులు వాటిని భుజించితే పరిస్థితి ఏంటి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు ఎదురవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు ఈ విషయంపై మహాదేవపూర్ సిడిపిఓ ను వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు సంబంధిత అంగన్వాడి సెంటర్ టీచర్ ను వివరణ కోరగా నేను లీవ్ లో ఉన్నానని నా దృష్టికి రాలేదు కానీ పేరెంట్స్ గ్రూపులో నాసిరకమైన గుడ్డు ఫోటో షేర్ చేశారని సమాధానం ఇచ్చారు.?

అయ్యప్ప ఆలయంలో అన్నప్రసాద వితరణ చేసిన కౌన్సిలర్ పూర్ణ చారి...

పరకాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): పరకాల హరిహర అయ్యప్ప క్షేత్రంలో మహా అన్న ప్రసాద వితరణ పరకాల 9వ వార్డ్ కౌన్సిలర్, ఓబీసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి తొలి అన్న ప్రసాద వితరణ అయ్యప్ప స్వాములకు చేశారు. అయ్యప్ప స్వామికి ఆలయ అర్చకులు గురు స్వామి మాణిక్యం బాపూరావు ఆధ్వర్యంలో అభిషేకం చేశారు. 150 మంది అయ్యప్ప స్వాములు మహా అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, పరకాల బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళి ప్రసాద్ రావు, బిజెపి నాయకులు మార్త బిక్షపతి, ఆర్పి జయంతి లాల్ ,మేఘనాథ్ , కాచం గురుప్రసాద్, శ్రీరామ్ రెడ్డి, ముల్క ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్, బండి భాస్కర్, శ్రవణ్, ప్రవీణ్, ఆలయ గురుస్వాములు దేశపతి, దంచనాల రాజు, గోపీనాథ్, ఏదుల రమేష్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్గా రవికిరణ్ ఎన్నిక

వరంగల్, నవంబర్ 22(వుదయం జిల్లా ప్రతినిధి) : పబ్లిక్ ప్రాసిక్యూటర్ అసోసియేషన్ ఎన్నికల్లో వరంగల్ నగరంలోని శంభునిపేట ప్రాంతానికి చెందిన పస్తం రవికిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈయన ఇటీవల అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా పదోన్నతి పొంది నర్సంపేట సెషన్స్ కోర్టుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ని పలువురు అభినందించారు. పస్తం రవికిరణ్ ఎన్నిక పట్ల జగిత్యాల సివిల్ సీనియర్ జడ్జి కంచ ప్రసాద్, పలువురు జడ్జీలు, ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, వంచనగిరి తిరుమల్ దయ్యాల సుధాకర్ కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు,జాతీయ అవార్డు గ్రహీత మండల నరసింహారాములు , కొండ్రెడ్డి నవీన్ రెడ్డి,కోల రాము, పూర్వ మిత్ర పరపతి సంఘం అధ్యక్షుడు చంద మనోహర్ , పాకాల రవి, మిమిక్రీ నంది పురస్కార్ అవార్డు గ్రహీత రాగి దామోదర్, కొంతం మోహన్ , రేకులపల్లి దామోదర్, బూర సంతోష్, కేదాశి రాజేష్, కొండోజు నాగరాజు, వనం రామకృష్ణ,కె.రమేష్,మల్లికార్జున్, అడుప రాజకుమార్ నిమ్మల సదానందం యాదవ్ బక్కి రంజిత్ అభినందిందిన వారిలో ఉన్నారు. అదేవిధంగా భవిష్యత్లో మరెన్నో ఉన్నత పదవులు అదిరోహించాలని వారు ఆకాంక్షించారు.

మాలల సింహ గర్జన పోస్టర్ల విడుదల

ఖానాపూర్,నవంబర్ 22(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండల కేంద్రంలో మాలల సింహగర్జన పోస్టర్ల ను జిల్లా మాలల జేఏసీ కన్వీనర్ తోగారి సుధాకర్ ఆ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.శుక్రవారం మధ్యాహ్ జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల సింహగర్జనకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. డిసెం 1న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో మాలల సింహగ కార్యక్రమం ఉంటుందన్నారు.ఆ కార్యక్రమానికి అంద తరలిరావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాలమహానా నాయకులు గజేల్లి లక్ష్మన్,జూపాక సుదీర్, భూపెల్లి మల్లన్న,ర కార్యదర్శి బెంజిమెన్,శరత్ బొజ్జ,జన్నారం మండల అధ్యక్షు బాలరాజ్,మాజీ ఎంపీటీసీ దాముక కరుణాకర్,సిటిమల భ కుమార్,కుంబాల రాజన్న, మేకల మాణిక్యం,కోడి సృజన్,మూ వెంకటేష్, జక్కుల సురేష్,బోట్ల సంజీవ్,శరత్, కో పద్మారావు,అల్గునూరి రవి, పద్మారావు,కోడి ఇసాక్, అల నర్సయ్య,మాల కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా డీఈవో గా ఏ.రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ నవంబర్ 22(వుదయం ప్రతినిధి)
రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న రమేష్ కుమార్ ను నాగర్ కర్నూల్ జిల్లా డీఈవోగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. రమేష్ కుమార్ ను నాగర్ కర్నూల్ జిల్లా డీఈవోగా పదవీబాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వుల్లో నరసింహారెడ్డి ఆదేశించారు.
నాగర్ కర్నూల్ జిల్లా డీఈవోగా ప్రస్తుతం పనిచేస్తున్న డాక్టర్ యం గోవిందరాజులును నారాయణపేట, డీఈవోగా బదిలీ చేస్తూ గద్వాల జిల్లాకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు.
నాగర్ కర్నూల్ డీఈఓ గోవిందరాజులు ఫిబ్రవరి 6వ తేదీ 2019 నాటినుండి సుదీర్ఘంగా జిల్లాలో సేవలందించారు. సుదీర్ఘంగా పనిచేసే జిల్లా విద్యాభివృద్ధికి కృషిచేసిన డిఈఓ గోవిందరాజులు పలువురు ప్రధానోపాధ్యాయులు కలిసి అభినందనలు తెలిపారు

భక్తిశ్రద్ధలతో సత్య సాయి బాబా వారి రథోత్సవం ఊరేగింపు..

నేడు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మధ్యాహ్నం అన్న ప్రసాద పంపిణీ.
సాయి మందిరంలో బాబా వారి జన్మదినోత్సవ వేడుకలు

నాగర్ కర్నూల్ నవంబర్ 22(వుదయం ప్రతినిధి) భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మదినోత్సవం నవంబర్ 23 వురన్కరించుకొని నాగర్ కర్నూల్పట్టణంలోని సాయి మందిరం నుండి ప్రధాన విధుల గుండా భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి రథోత్సవం ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు కన్వీనర్ హకిం విశ్వప్రసాద్ తెలిపారు.జన్మదినొస్తవ వేడుకలు నందర్భంగా శనివారం మధ్యాహ్నం జిల్లా ఆసుపత్రిలో రోగి సహాయకులకు ప్రత్యేకంగా నారాయణ సేవ,అన్నప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.సాయి మందిరంలో ప్రత్యేక పూజలు సాయంత్రం బాలవికాస్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు డోలారోహనం,కేక్ కటింగ్, ప్రత్యేక సాయి భజనలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి కృప కటాక్షాలు పొందాలని ఆయన కోరారు.రథోత్సవంలో యువత సత్యసాయి భక్తులు వివిధ కన్వీనర్లు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా రామాలయంలో కార్తీక దీపారాధన ప్రత్యేక పూజలు..

నాగర్ కర్నూల్ నవంబర్ 22(వుదయం ప్రతినిధి) పట్టణంలోని రామ్ నగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. శుక్రవారం నాడు ప్రదోషకాలంలో సామూహిక దీపారాధన ఆకాశ దీపోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లం బాలసాగర్,రవీందర్,ఈ. రవి ప్రకాష్, శ్రీనివాసులు, గుంపుల విజయకుమార్, అరుణ,శారద,నాగమణి, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.